# ఆలయాలు ప్రజల్లో భక్తిని పెంపొందిస్తాయి

## -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి హాజరైన మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మే 13, (ప్రభాతవార్త):**

ప్రజల్లో భక్తిని పెంపొందించేందుకు ఆలయాలు మార్గదర్శిగా నిలుస్తాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. మంత్రి మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో శ్రీ కంఠ మహేశ్వరుడి ఆలయం నిర్మించడం మంచి శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఫీర్జాదీగూడ కార్పోరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, బాలగోని చిన్న నర్సింహులు గౌడ్, బోయపల్లి సత్తిరెడ్డి, కెఎం. రెడ్డి, బి. రాజేశ్వర్‌రెడ్డి, జితేందర్ నాయక్, యంజాల బాస్కర్ గౌడ్, అల్వాల దర్శన్, మట్ట దశరథ, బి. శంకర్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, బి. సుమన్ గౌడ్, నల్లవెల్లి మురళి, బాలగోని విజయ్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

శనివారం మధ్యాహ్నం 12 గంటల లోగా విధులకు హాజరు కాని సెక్రెటరీల స్థానంలో ప్రత్యామ్నాయంగా కొత్త వారిని నియమించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అనధికార గైర్హాజరు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు అనధికార గైర్హాజరు నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల లోగా విధులకు హాజరుకావాలని,హాజరైన వారిని మినహాయించి,హాజరుకాని సెక్రెటరీల జాబితా సిద్ధం చేసి వారి స్థానంలో తాత్కాలిక నియామకాలు ఆదివారం సాయంత్రం వరకు చేపట్టాలని ఆదేశించారు.ఏ గ్రామంలోనైతే సెక్రెటరీలు విధులకు హాజరు కాలేరో సదరు సెక్రెటరీల స్థానంలో అదే గ్రామానికి చెంది డిగ్రీ పూర్తి చేసి,కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిని కొత్త సెక్రెటరీలుగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గతంలో నిర్వహించిన రిక్రూట్మెంట్ ఆదారంగా వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ప్రాధాన్యతను ఇచ్చి ఎంపిక చేయాలని సూచించారు.అన్ని మండలాలలో ఎంపిడివోలు ,తహసీల్దారులు,మండల సూపర్‌వైజర్లు ,ఎంపిఓలు, ఏపిఎంలు సంబంధిత గ్రామ సర్పంచ్‌లు ,ఉప సర్పంచ్‌లతో సంప్రదించి హాజరుకాని గ్రామ కార్యదర్శుల స్థానంలో ఆదివారం రోజు గ్రామ సభలు నిర్వహించి డిగ్రీ విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం గల అదే గ్రామానికి చెందిన అభ్యర్థులను ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు.గ్రామ సభలు నిర్వహించి తీర్మానం ప్రకారం ఎస్సీ స్థానంలో ఎస్సీలకు,ఎస్టీ బిసి స్థానాల్లో అట్టివారిని నియామకం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,వికారాబాద్ తాండూరు ఆర్డివోలు విజయ కుమారి,అశోక్ కుమార్,అందరూ జిల్లా అధికారులతో పాటు ఎంపిడివోలు, తహసీల్దార్లు,ఎంపిఓలు,ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మాతృమూర్తులకు మదర్స్ డే శుభాకాంక్షలు : ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

మనందరిని కంటిపాపలా కాపాడే మన మాతృమూర్తులకు అందరికి మదర్స్‌డే శుభాకాంక్షలు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ....పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ..ఆమె చల్లని ఒడిలో మొదలైంది.ఈ జన్మ,కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం బాధ్యత కోసం..కుటుంబం కోసం అందర్ని కనుపాపలా తలచి ఆత్మీయత పంచి తనవారి కోసం అహర్నిశలు కష్టంచి వారిని సహించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసేది అమ్మ ప్రేమని కొనియాడారు..అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే అమ్మను ఎంత పొగిడినా తక్కువే...త్యాగమా ప్రేమా కలిస్తే అందులో నుంచి అమేనమ పుట్టుకోస్తుంది.అమ్మకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మ ఉన్న చోట అదృష్టం పురి తిప్పి ఆడుతుంది.అమ్మ లేకపోతే జననం లేదు...అమ్మ లేకపోతే గమనం లేదు..అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదని అమ్మే లేకపోతే అసలు సృష్టే లేదు అని మానం దరిని కంటి పాపలా కాపాడే మన అందరి మాతృమూర్తులకు మదర్స్‌డే శుభాకాంక్షలు అన్ని జిల్లా కోటిరెడ్డి తెలిపారు.

# అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ : కాంగ్రెస్

**-డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు**
**-కేజీటూపీజీ ఉచిత నిర్భంద విద్యను పూర్తిస్థాయిలో అమలు చేస్తాం**
**-సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**



ఫోన్‌లో కర్ణాటక ఎన్నికల ఫలితాలను చూస్తున్న భట్టి విక్రమార్క

**షాబాద్, మే 13. ప్రభాతవార్త :**

రాష్ట్రంలో క్రీడ ప్రాంగణాలకు బోర్డులు పెట్టి కొబ్బరికాయాలు కొట్టినట్లు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పరిస్థితి అలాగే ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 57వ రోజు షాబాద్ మండల కేంద్రానికి చేరుకుంది. షాబాద్‌లో ఆయనకు మహిళలు బోనాలు, మంగళహారతులతో, యువత, గ్రామస్థులు బ్యాండ్ మేళాలతో ఘనస్వాగతం పలికారు. షాబాద్ చౌరస్తాలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బహిరంగ సమావేశం నిర్వహించారు.ప్రజా గాయకుడు గద్దర్ ఆటపాటలతో సభలో ప్రజలను, నాయకులను ఉత్సాహ పరిచారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ మాజీ సహాయ మంత్రి జేడీ శీలం, ప్రజాయుద్ధ నౌక గాయకులు గద్దర్, టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమాకుమార్, ప్రచార కార్యదర్శి రహమాత్ ఉల్లా, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకు వచ్చి రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఆనాడు ఇందిరా గాంధీ సమగ్ర భూహక్కు చట్టాన్ని తీసుకువచ్చి ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 24లక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలన్నారు. గతంలో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ గుర్తుమీద పోటి చేసి గెలిచిన తర్వాత ఇతర పార్టీలకు వెళ్లిన వారికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. చల్ జంగిల్ అనే నినాదంతో ఆదివాసులకు కూడా భూహక్కులు కల్పించాలన్నారు. చందన్‌వెల్లి భూసమస్యలను పార్లమెంట్ వరకు తీసుకెళ్తామన్నారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అకాల వర్షాలతో రైతులు పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం సకాలంలో ధాన్యం, కూరగాయాలు కొనుగోలు చేసే పరిస్థితుల్లో కూడా లేదన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. విద్యాహక్కు చట్టం, ఉచిత నిర్భాంద విద్యాను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డి లేని రుణాలు అందిస్తామన్నారు. రైతుకూలీలకు రైతుబంధు లాగా సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామన్నారు. చందన్‌వెల్లిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2వేల ఎకరాలను పేదలకు అసైన్డ్ భూములు ఇస్తే పేదలనుంచి ఆ భూములను లాక్కొని బీఆర్ఎస్ ప్రభుత్వం బడా వ్యాపారవేత్తలకు అమ్ముకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి సొమ్ముతో దేశంలో ఆయా రాష్ట్రాల్లో బీఆర్ఎస్ పార్టీని విస్తరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, సీనియర్ నాయకులు జ్యోస్నారెడ్డి, సదాలక్ష్మి, రాచమల్ల సిద్దేశ్వర్, భీంభరత్, దేశమల్ల ఆంజనేయులు, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, చింపుల సత్యానారాయణరెడ్డి, తమ్మలి రవీందర్, ఆశ్వాక్ అలీ, రషీద్ పటేల్, జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింలు, భార్గవ్‌రామ్, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, తమ్మలి మాణెయ్య, కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, మల్లేష్, జయమ్మ వెంకట్‌రెడ్డి, అరుణఆంజనేయులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆశ్విని, నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, అత్తార్ పాషా, రవీందర్, భార్గవ్‌రామ్, ఆంజనేయులు, నర్సింలు, శ్రీశైలం, రవీందర్,

## కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు

కర్ణాటకలోని ఫలితాలు దేశవ్యాప్తంగా పునరావృతం అవుతాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం షాబాద్ నుండి మరియాపురం వరకు పాదయాత్ర నిర్వహించారు. షాబాద్ మండల పరిధిలోని మరియాపురం గ్రామ శివారు వద్ద కర్ణాటక ఎన్నికల ఫలితాలను ఫోన్‌లో చూశారు. అక్కడ మెజారిటీ స్థానాలు కనిపించడంతో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజలు బీజేపీతో విసుకుచెందారన్నారు. తెలంగాణలో 6నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు.దేశవ్యాప్తంగా బీజేపీకి ఎదురుగాలి వీస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూ దన్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయ కులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేకర్, దేశమల్ల ఆంజనేయులు, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, పెంటారెడ్డి తదితరులు ఉన్నారు.



భట్టి విక్రమార్కకు స్వీట్ తినిపిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

# విష్ణు, శివాలయంలో ఘనంగా పూజలు,యజ్ఞహోమాలు

**-నేడు శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం**
**-రేపు శ్రీ శివలింగ విగ్రహ ప్రతిష్ట..ముగింపు కార్యక్రమం**
**-పూర్వం అక్కన్న,మాదన్నలు నిర్మించిన పురాతన దేవాలయంకు మహర్ధశ**
**-దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**



ఉద్దెమర్రిలో శ్రీ విష్ణు, శ్రీశివాలయంలో శివలింగ ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న ఎంసిపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, పలువురు నాయకులు, భక్తులు



ఆలయంలో యజ్ఞహోమాలు, ప్రత్యేక పూజలు జరుగుతున్న దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధిమే 13, ప్రభాతవార్త :**

ఉద్దెమర్రిలోని శ్రీ విష్ణు, శ్రీశివాలయంలో శివపంచాయతన సహిత ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం 37వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వేదపండితులచే పూజలు..యజ్ఞహోమాలు అంగరంగ వైభవంగ జరుగుతున్నాయి. ఆలయ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు అత్యంత వైభవంగ జరుగుతున్నాయి. శనివారం ఆలయంలో వేదపండితులు యజ్ఞహోమాలు నిర్వహించారు. పలువురు దంపతులు ఈ యజ్ఞహోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో పూర్వం శ్రీవిష్ణు, శ్రీశివాలయంను భక్త రామదాసు మేనమామలు అక్కన్న,మాదన్నలు ఈ ఆలయంను నిర్మించటం జరిగింది. ఈ అతిపురాతన ఆలయంలో శ్రీ విష్ణు, శ్రీ శివుని కోసం వేరువేరుగా ఆలయాలు పూర్వపు రాతి కట్టడాలతో నిర్మించటం జరిగింది. ఆలయ ప్రాంగణంలోపల ఓ ఆలయంలో శ్రీవిష్ణు కోసం, మరో ఆలయం శివుని కోసం నిర్మించటం జరిగింది. అయితే ఓ ఆలయంలో కొన్నేళ్ల కిందటనే శ్రీవేంకటేశ్వరస్వామిని నిలిపి పూజలు నిర్వహించటం జరుగుతుంది. ఇక మరో ఆలయంలో శివుని లింగం ఏర్పాటు చేయాలని భావించి విగ్ర ప్రతిష్ట కోసం ప్రత్యేక పూజలు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. అయితే అక్కన్న మాదన్నలచేత నిర్మించ బడిన అతి పురాతన దేవాలయం, ఈ దేవాలయంను శ్రీవిష్ణు,శ్రీశివ దేవాలయంగ నామకరణం చేశారు. ఉద్దెమర్రి శ్రీవిష్ణు,శ్రీశివాలయం దేవస్థానం దేవాదాయ,ధర్మాదాయ శాఖ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉద్దెమర్రి గ్రామం వారితో పాటు పరిసర గ్రామాల ప్రజా ప్రతినిధుల, నాయకులు, భక్తుల, దాతల అందరి చేయూతతో ఆలయ అభివృద్ధి ముమ్మరంగా కొనసాగుతుంది. పురాతన కట్టడాలతో ఉన్న ఈ ఆలయంకు ప్రత్యేక చరిత్ర ఉంది. పూర్వం నుంచి ఈ ఆలయం అక్కన్న,మాదన్నల ఆలయంగా పిలవబడేది. ఆ తరువాత ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంగా పిలవబడింది. ప్రస్తుతం ఇక శ్రీవిష్ణు,(శ్రీవేంకటేశ్వరస్వామితో పాటు), శ్రీశివలింగం ఏర్పాటు చేస్తున్నందున ఇక శ్రీవిష్ణు,శ్రీశివ దేవాలయంగా మారింది. అక్కన్న, మాదన్నలు నిర్మించిన పురాతన రాతికట్టడ ఆలయంకు ఇక మహర్ధశ ఏర్పడి ఈ ఆలయం రూపురేఖలు మారి భక్తులను ఆకర్షింపు చేస్తుంది. గత రెండేళ్ల నుంచి రోజురోజుకు మరింత అందరి సహకారంతో పురోభివృద్ధి చెందుతూ భక్తులను ఆకర్షింప చేస్తుంది. ఆలయం పక్కనే వాగు ఉండి కోనేరును తలపించటం నీటి జలకళ ఉండి ఆలయంకు ప్రత్యేకత చాటుతుంది. ఈ నెల 11వ తేదీ నుంచి 15వరకు 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శివలింగ ప్రతిష్ట పూజలు జరుగుతున్నాయి. ఇక ఆదివారం ఉదయం 11గంటలకు (14న) శ్రీభూనీళా సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి వారి దివ్య కల్యాణోత్సవంను నిర్వహించనున్నారు. ఇక 15న సోమవారం గురుదేవుల చేత శివాలయంలో యంత్ర ప్రతిష్ట, శివలింగం మూర్తి విగ్రహ ప్రతిష్ట నిర్వహించటానికి వేద పండితులు మూడు రోజుల నుంచి ప్రత్యేక పూజలు యజ్ఞహోమాలు నిర్వహిస్తున్నారు. కల్యాణోత్సవంకు, విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీస్వామి వార్లను దర్శించుకోనున్నారు. ఉద్దెమర్రి గ్రామంలో శ్రీవిష్ణు,శ్రీశివాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగ పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ వారు, పలువురు గ్రామ పెద్దలు, పలువురు నాయకులు భక్తుల రాక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగ ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఈ సందర్భంగ ఉద్దెమర్రి గ్రామంలో జరిగిన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారిక మురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనటం జరిగింది.

# పార్కుల ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణం

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**
**-రూ.38లక్షలతో కాలనీలో పార్కు ఏర్పాటుకు శంఖుస్థాపన**



పార్కు ఏర్పాటు కోసం శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్ , మే 13,(ప్రభాతవార్త):**

పట్టణాలలో, పల్లెలో పార్కులు ఏర్పాటు చేయడం వల్లన ఆయా కాలనీలలో గ్రామాల్లో ప్రజలకు అహ్లాదకర వాతవరణం లభించడం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం మున్సిఫల్ పరిదిలోని 7వ వార్డు ఈశ్వర్‌కాలనీలో రూ.38లక్షలతో ఏర్పాటు చేయనున్న పనులకు స్థానిక కౌన్సిలర్ ఈశ్వర్‌రాజుతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగ అభివృద్ధి చెందిన మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులలో పార్కులను ఏర్పాటు చేయడం ద్వార బిజి బిజిగా గడిపె కాలనీ వాసులకు పార్కులు అనుకులంగ ఉంటాయని అన్నారు. ఆహ్లాదకరమై వాతవరణంలో కొద్దిసేపు సేద తీర్చుకోవచ్చని అన్నారు. రూ.38 లక్షలతో నిర్మించే ఈ పార్కులో సెంట్రల్ లైట్లు, బోరు, కంపౌండు వాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అనుకులంగ ఉండే విదంగ పార్కులు తీర్చిదిద్దాలని కౌన్సిలర్ ఈశ్వర్‌రాజుకు సూచించారు. అభివృద్ధిలో షాద్‌నగర్ మున్సిపాలిటి ఆదర్శంగా కనిపించిందని పట్టణ అభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములు అయితే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం తమ కాలనీలలో మురుగునీటి సమస్యలు అధికంగ ఉన్నాయని స్థానిక కౌన్సిలర్ ఈశ్వర్‌రాజుతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో మాట్లాడుతూ కాలనీలో నెలకోన్న సమస్యలను పరిష్కారించాలని కోరారు. సానుకులంగ స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్‌కు, కౌన్సిలర్ ఈశ్వర్‌రాజుకు సమస్యలను పరిష్కారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజు, మాజి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మున్సిపల్ కమిషనర్, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

**-జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదరామాద్, మే 13, ప్రభాతవార్త:**

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవండంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు వాడవాడల్లో ర్యాలీలు నిర్వహించి,టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.గతంలో ఎన్నడూ లేనంతగా భారీ మేజార్టీతో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో ఉదయం నుంచే కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఉదయం నుంచి టివీల వద్ద కర్ణాటక ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బిజెపి కంటే పలు రౌండ్లల్లో ముందంజలో కొనసాగడంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఒక్కసారిగా ఆనందంతో మునిగి తేలుతూ కనిపించారు.మధ్యాహ్నం సమయంలో పది రౌండ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగానే ఎవరి మద్దతు లేకుండా అధికాం చేపట్టడం ఖాయమని తెలిసిపోవడంతో మధ్యాహ్నం నుంచి గ్రామాలు పట్టణాలు,మున్సిపాలిటీలు,నియోజవర్గ కేంద్రల్లో, మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాన కూడల్లకు చేరుకొని నృత్యాలు చేస్తు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఇబ్రహింపట్నం నియోజవర్గం పరిధిలో స్థానికంగా మల్‌రెడ్డి రంగారెడ్డ,మహేశ్వరం నియోజకవర్గంలో చల్లా నర్సింహ్మారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి,షాద్‌నగర్ నియోజకవర్గలో వీర్లపల్లి శంకర్‌లు ఇలా కల్వకూర్తి,రాజేంద్రనగర్,చేవెళ్ల,ఎల్.బి నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మదుసూదన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కొంద్రు ప్రవీణ్ తదితరులున్నారు.

# లక్ష్మాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



లక్ష్మాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన .డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న ఎంపిపి వి.హారికమురళీగౌడ్, సర్పంచు, ఎంపిటిసి, డైరక్టర్లు, తదితరుల

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఆయన మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్ తో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి పంటలు పండించిన రైతులకు వరిధాన్యం కొనుగోలుకు మద్దతు ధర చెల్లించటం జరుగుతుందని రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు సందర్భంగ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండ అన్ని సౌకర్యాలు కల్పించటం జరుగుతుందని అన్నారు. శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం ఆద్వర్యంలో వరి ధాన్యంను కొనుగోలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. వరిధాన్యంను విక్రయించుకున్న రైతులకు బ్యాంకు ఖాతాల్లో రూపాయలు జమ చేయటం జరుగుతుందని చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, ఎంపిటిసి పి.నాగరాజు, గ్రామాల సర్పంచులు జామ్ రవి, రాంచంద్రయ్య, గ్రామ ఉపసర్పంచు వైద్యనాథ్, సొసైటీ డైరక్టర్లు వంగ భూమిరెడ్డి, కొండ బిక్షపతి, జిలకర విష్ణు, బాబుసింగ్‌నాయక్, లక్ష్మిగారి నర్సింలుగౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల కోఆప్షన్ గౌస్‌పాష, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు అనిల్‌రెడ్డి, చిత్తయ్యగౌడ్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపూర్ బాధితులకు సొసైటీ నుంచి ఆర్థిక సహాయం పంపిణీ : చైర్మన్**

శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం సభ్యులకు సర్వసభ్య సమావేశంలో మాట ఇచ్చిన ప్రకారం మృతిచెందిన సంఘ సభ్యుల బాధిత కుటుంబాలకు 6వేల రూపాయల చొప్పున సంఘం నుంచి ఆర్థిక సహాయం అందించటం జరిగిందని సొసైటీ చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి తెలిపారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్ గ్రామంను సందర్శించి ఉప్పరి నర్సింలు, ముద్దపురం యాదయ్యల బాధిత కుటుంబాలకు 6వేల రూపాయల చొప్పున చెక్కులు ఆర్థిక సహాయం అందించటం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, సర్పంచు రాంచంద్రయ్య, సొసైటీ డైరక్టర్లు సొసైటీ డైరక్టర్లు వంగ భూమిరెడ్డి, కొండ బిక్షపతి, జిలకర విష్ణు, బాబుసింగ్‌నాయక్, లక్ష్మిగారి నర్సింలుగౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల కోఆప్షన్ గౌస్ పాష, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు అనిల్‌రెడ్డి, చిత్తయ్యగౌడ్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు. ..దీనికి ముందుగా అలియాబాద్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డిలు సందర్శించి పరిశీలించారు. దీనిలో సంఘం డైరక్టర్లు నరేందర్‌రెడ్డి, వంగ భూమిరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**-ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం శూన్యం**
**-రంగాపూర్ రైతు ఆందోళన**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

విద్యుత్ సంస్థ అధికారుల నిర్లక్ష్యం రోజు రోజుకి ఎక్కువైంది.రైతులు అనునిత్యం ప్రమాదాలను తప్పించుకుంటూ బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నా వారి సమస్య మాత్రం పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారు.పరిగి మండలం మాదారం గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్ వ్యవసాయ భూములు రంగాపూర్ శివారులోకి వస్తాయి.పొలం వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ..ప్రమాదకరంగా మారాయి.వాటిని సరిచేయాలని పలుమార్లు విద్యుత్ సంస్థ సహాయ ఇంజనీర్ దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయిందని రైతు వాపోతున్నారు.ప్రస్తుతం గాలి దూమారం సీజన్ కావడం వల్ల ఏ క్షణమైనా తీగలు తెగిపడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## పాదయాత్రకు తరలిన మండల నాయకులు



బైక్ ర్యాలీతో తరలివెల్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 13,(ప్రభాతవార్త):**
కాంగ్రెస్ పార్టీ సిఎల్పి నేత బట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి జిల్లెడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెల్లారు. దాదాపు 200ల బైకులతో ర్యాలీగా వెల్లారు, పాదయాత్ర కొందుర్గు మండలానికి చేరుకున్న సందర్భంగా మండల నాయకులు అక్కడికి చేరుకుని పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజుతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత

**శంకర్‌పల్లి, మే 13. ప్రభాతవార్త :**
శంకర్‌పల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ.2,51,000 విరాళాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజునాయక్ అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు చేయూత అందించడం అభినందనీయమని సేవా సమితి సభ్యులు సాత ప్రవీణ్‌కుమార్, జూలకంటి పాండురంగారెడ్డి, విశ్వేశ్వర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నిస్వార్థ సేవకుడు కావలి సత్తయ్య



నర్సప్పగూడలో సత్తయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

**నందిగామ మే13,ప్రభాతవార్త :**
ప్రజాసేవయే పరమావధిగా అనుక్షణం ప్రజాసేవకు అంకితమైన నర్సప్పగూడ కావలి సత్తయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు అధికారులు,రాజకీయ ప్రముఖులు,సంఘ సేవకులు,ఆయా గ్రామాల ప్రజలు గుర్తు చేశారు.శనివారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో కావలి కారుల సంఘం అధ్యక్షుడు కావలి సత్తయ్యకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజాసేవయే పరమావధిగా భావించి,ఎంతో మంది జీవితాలకు వెలుగులిచ్చిన సత్తయ్య జీవితం గర్వించదగినదన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.నివాళులర్పించిన వారిలో కావలి ప్రభాకర్, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా



చెన్నోజి నరేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్ తుంగ ధర్మేందర్

**కీసర,మే13,ప్రభాతవార్తః**
నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు.శనివారం చీర్యాల గ్రామంలో చెన్నోజి నరేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా కూడా నరేష్ కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## కీసరగుట్ట నూతన ఈఓగా నరేందర్



కీసరగుట్ట ఆలయ నూతనంగా నియమితులైన ఈఓ నరేందర్ మంత్రి మల్లారెడ్డిని కలిసిన దృశ్యం

**కీసర,మే13,ప్రభాతవార్తః**
కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వామి ఆలయ నూతన ఈఓగా నరేందర్‌ని నియమించారు.శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మతో కలిసి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ఈఓని మంత్రి అభినందించారు.ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు.

### తెలంగాణలో కర్ణాటక తరహా ఫలితాలు రావడం ఖాయం

-టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి చిలుక మధుసదన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక తరహా ఫలితాలు రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసదన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి,స్వీట్లు తినిపించుకొని పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొం ద్రు ప్రవీణ్,మండల అధ్యక్షులు జడల రవీందర్,మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్,నాయకులు ఈగల రాములు,రమేష్,గౌస్ తదితరలున్నారు.



కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో ఇబ్రహీంపట్నంలో స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు

## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పక్క రాష్ట్రమైన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లాలోని వివిధ మండలాలతో పాటు జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కేం ద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్ (అత్తు) అధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులు డోల్ చప్పుళ్ళతో నృత్యాలు చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో సైతం కర్ణాటకలాగానే ఫలితాలు వస్తాయన్నారు. కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పు బిజెపికి చెంపపెట్టులాంటిదన్నారు. మోడీ, అమిత్‌షా, జెపి నడ్డా మాటలు నమ్మె పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, నరసింహ్మారెడ్డి, గయాజుద్దీన్, మధు, ఫయాజ్, మజార్ మలిక్, బిక్షపతి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

**డీసీసీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో..**



జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులుల

రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందని జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో డీసీసీ ఓబీసీ సెల్ అధ్వర్యంలో పాత బస్టాండు వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో ఇందిరామ్మ రాజ్యం వచ్చితీరుతుందన్నారు. తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కలిమొద్దీన్, షాబుద్దీన్, జంగోని శ్రీనివాస్‌గౌడ్, సామల సంతోష్, సీతాబాలు, ప్రసాద్, మోతే కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో..**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించి అధికారంలోకి రావడంతో తొగుట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి అధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, శ్రీనాకర్‌రెడ్డి, అఖిల్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, నర్సింలు, తిరుపతి, నర్సింలు, కనకయ్య, భరత్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో..**

**బెజ్జంకి, మే 13, ప్రభాతవార్త :** కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం కైవసం చేసుకోవడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కర్ణాటకలో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. తెలంగాణలో సైతం కర్ణాటక తీర్పే వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ ఓబీసీ సెల్ అధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**కోహెడలో..**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య అధ్వర్యంలో మండల కేంద్రంలోని కోహెడలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి ఇప్పటికైనా మత రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. బిజెపి ప్రజలు తగిణ గుణపాఠం చెప్పారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ శ్రేణులు సుధాకర్, వెంకటస్వామి, బీమ్‌రెడ్డి తిరుపతిరెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్‌గౌడ్, రఫీ, అంకుష్, కిష్టయ్య, శ్రీనివాస్, సంజీవరెడ్డి, నాగిరెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతి, శ్రీధర్, రవీందర్, సంజీవ్, సతీష్, నారాయణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో..**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో చిన్నకోడూరు మండల కేంద్రంలో అ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి ,స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన ఉన్న ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు రమేష్, బంక చిరంజీవి, మిట్టపల్లి కనకరాజు, నర్సయ్య తదితరులు ఉన్నారు.



బెజ్జంకిలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**దుబ్బాక, భూంపల్లిలో సంబరాలు**

**దుబ్బాక, మే 13, ప్రభాతవార్త :**
కర్ణాటక ప్రజల తీర్పుతో 2023-24 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కర్ణాటకలో 224 స్థానాలకు గానూ కాంగ్రెస్ పార్టీ 136 స్థానాలను కైవసం చేసుకోవడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసే బిజెపికి కన్నడ ప్రజలు బుద్దిచెప్పారనిన తెలిపారు. అలాగే భూంపల్లి-అక్బర్‌పేట మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నరేందర్‌రెడ్డి, అనంతుల శ్రీనివాస్, నర్మేట ఏసురెడ్డి, అకుల భరత్, కొంగర రవి, జయపాల్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, సంపత్, అశోక్, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో..**

**జగదేవ్‌పూర్, మే 13 (ప్రభాతవార్త):** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం జగదేవ్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టులాంటిదని, దేశం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు దేశ ప్రజలు ఎప్పుడూ మరిచిపోరని అన్నారు. పార్టీ చేసిన సేవలకు నిదర్శనమే కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు మరిచిపోరని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌రెడ్డి, గొల్లపల్లి ఎంపిటిసి మహేందర్, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు గుబ్బ శ్రీనివాస్‌రావు, పాషా, పనగట్ల హరి కిషన్, కొత్త నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అమరరాము, అజిత్, రషీద్, బాల్‌రెడ్డి, చిరంజీవి, మహిపాల్‌రెడ్డి, బట్టు మహేందర్‌రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కోహెడలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**మర్కుక్ మండల కేంద్రంలో..**

**మర్కుక్, మే 13 (ప్రభాతవార్త):** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మండల పరిధిలోని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



దుబ్బాకలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు



చిన్నకోడూరులో టపాసులు కాల్చి సంబరాలు జరుపుతున్న దృశ్యం



జగదేవ్‌పూర్‌లో సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం



పాములపర్తిలో టపాకాయలు కాల్చుతున్న దృశ్యం

## కమ్యూనిస్టు కంచుకోటలో ఎవరి ఆటలు సాగవు

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**హుస్నాబాద్,మే13,ప్రభాతవార్త :**
కమ్యూనిస్టు కంచుకోట హుస్నాబాద్‌లో ఎవరు ఆటలు సాగవని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ గడ్డపై ఎర్ర జెండా ఎగరడం కాయమని సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి,సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్‌లో అధికారంలో ఉండి అభివృద్ధి చేయడంలో కొంత మంది విఫలమయ్యారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజలు చైతన్యం గల ప్రజలని ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో గతంలో 8 సార్లు శాసనసభ్యులుగా సిపిఐ పార్టీనే అధికారంలో ఉందని గుర్తు చేశారు.ఈ నెప థ్యంలోనే వచ్చే ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు అభివృద్దితో పాటు మార్పును కోరుకుం టున్నారన్నారు. ప్రస్తుతం హుస్నా బాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వొడితల సతీష్ కుమార్ అసమర్థతతోనే మొట్ట ప్రాంతం సస్యశ్యామలంచేసేటువంటి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తికాలేకపోతుందన్నారు. ఈ జిల్లా నుండే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావులు ఉన్నా ఈ ప్రాంతంపై సవతి తల్లి ప్రేమను వెల్లబోస్తున్నారని మండి పడ్డారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ది చేసుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను ముమ్మరం చేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15వ తేదీన హుస్నాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సభకు ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆ పార్టీ నాయ కులు గడిపె మల్లేష్,జాగిరి సత్యనారాయణ, కొమ్ముల భాస్కర్, ఎడల వనేష్, అందె స్వామి, లక్ష్మారెడ్డి, కొయ్యడ సృజన్, జేరి పోతుల జనార్ధన్, పద్మ,లక్ష్మి, సంజీ వరెడ్డి, రాజు,స్వాతి, నిర్మల పాల్గొన్నారు.

## సీడ్‌బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ రాష్ట్రం

**జగదేవ్‌పూర్, మే 13 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం, రైతుబీమా లాంటి పథకాలు అందజేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రం సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఎదిగిందని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డిలతో కలిసి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని దళారుల నుండి నష్టపో కుండా ఉండాలని అన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరతో మంచి లాభాలు ఘడిస్తున్నారని, రైతు సంక్షేమ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.

## అధ్వానంగా మారిన ఐకెపి వివో ఏలా బతుకులు

**మిరుదొడ్డి, మే 13, ప్రభాతవార్త :** గత 20 యేండ్ల నుంచి మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న గ్రామీణ స్థాయి వివోలను ప్రభుత్వం గుర్తించడం లేదని వివోల సంఘం జిల్లా నాయ కులు యమున, మహేష్‌లు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపే కార్యక్రమాన్ని చేపట్టారు. వివోలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమాను అందించాలన్నారు. సెర్ప్ నుంచి ఐడి కార్డులు అందించాలన్నారు. అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. గ్రేడింగ్‌తో సంబం ధం లేకుండా ప్రతి నెల వేతనాన్ని నేరుగా వ్యక్తిగత ఖాతాలోనే జమ చేయాలన్నారు.వివోఏలు స్వప్న, మంగమ్మ, ప్రియాంక, మానస, లావణ్య, రాణి, సిద్ది రాములు, కనకయ్య, వెంకటలక్ష్మీ, సుమలత, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్న రాజు, సర్పంచి జ్యోతి

## సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట,మే13, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. శనివారం మండల పరిధి జంగరాయి గ్రామంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను సర్పంచి జ్యోతితో కలిసి అందించారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాదపడుతూ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉండే వారి కోసం సీఎం సహాయనిది ద్వారా నిదులు విడుదల చేస్తూ సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారన్నారు.ఆపద సమయంలో ఆదుకునేందుకు సీఎం సహాయనిది ఉపయోగతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## చెరువు కుంటల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట

**వర్గల్, మే 13 (ప్రభాతవార్త):** వర్గల్ మండలంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు జెడ్‌పిటిసి బాలు యాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, ఎంపిటిసి జయమ్మ భీంరెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శాకారంలో రూ.10 లక్షల వ్యయంతో ధర్మాయిచెరువు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌ల నిర్మాణం చేపట్టడంతో పెద్ద ఎత్తున భూగర్భ జల మట్టం పెరగడంతో పాటు గోదావరి జలాలను చెరువులు, కుంటలలో నింపుతుండడంతో నీటితో కళకళలాడుతున్నాయన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మరమ్మతు పనులు పూర్తి చేయాలని, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలబిసిసెల్ అధ్యక్షుడు మురళిగౌడ్ పాల్గొన్నారు.

# పట్టణాలాభివృద్ధి, ప్రజాసంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

-రైల్వేవంతెన పూర్తికి చర్యలు..రెండోవిడత 1100 దళితబంధు

-బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే హక్కులేదు: మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం జరిగిన ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, సమస్యలు, సంక్షేమ పథకాల నిర్వహణపై తెలియజేశారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రైల్వేవంతెనపై ఈనెల 18న జిల్లా కలెక్టర్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష జరిపిస్తామని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో రెండో విడత 1,100 మందికి దళితబంధు పథకాన్ని అమలు చేసేందుకు అధికారులతో చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వభూమిలో ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఈనెల 31వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకుంటే జిఓ.58 కింద అధికారులు విచారణ జరిపి స్థలాలు క్రమబద్దీకరణ చేస్తారని తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో హిందూ, ముస్లీం, క్రైస్తవులకు సమానంగా స్మశానవాటికలకు సర్కారీ భూములను కేటాయించామని, మున్సిపల్ నిధులతో వాటి అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని పేర్కొన్నారు. గతంలో ఏప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుభీమా, పేదవిద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, విదేశీ విద్యకు రూ.20 లక్షల మంజూరు వంటి పథకాలతో ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు మోసపూరిత మాటలు చెబుతారని, వారికి ఓటు అడిగె హక్కు లేదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు వారిని నిలదీయాలని తిరిగి బీఆర్ఎస్‌నే గెలిపిస్తే సంక్షేమ పథకాలు మరిన్ని అమలు చేస్తారని తెలిపారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో పలు చోట్ల నాయకులు పెద్ద సంఖ్యలో స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు బీఆర్ఎస్ జెండాలతో గులాబిమయం చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేష్, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొట్టు అరుణ, ఎస్‌కె.శౌకత్ మియా, పల్లె అరుణ, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు కనపాల పెర్సీ బాయి, మెడబొయిన వెంకటేశ్, కె.రాజేశ్, పోతబత్తిని స్టీవెన్, మైసమ్మగుట్ట డైరక్టర్లు బర్ల సరోజ, బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, అబ్దుల్‌అజీజ్, మాజీ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, సొసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, మహిళా అధ్యక్షురాలు పైళ్ల అండాలు, మైనారిటీ అధ్యక్షులు కుతుబుద్దీన్, వార్డుకమిటీ అధ్యక్షులు, మాజీ వార్డుసభ్యులు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**
శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వద్ద ఉన్న బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 9గంటల సమయంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట బ్రిడ్జి కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి (30-35) మృతిచెంది పడి ఉన్నట్లు సమాచారం స్థానిక విఆర్ఎకు అందటంతో వెళ్లి పరిశీలించగా వ్యక్తి మృతిచెంది ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. అయితే మృతిచెందిన వ్యక్తి ముఖంపై రక్తపు గాయాలు,మరకలు ఉండటంతో కిందపడి ఉంటాడా అనేది తెలియకుండ ఉందన్నారు. అయితే మృతుడు ఒంటిపై షర్టు లేదని, బ్లూనైట్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు.ఛామనఛాయ రంగులో ఉంటారని, ఎడమ చేతి దగ్గరలో పుట్టుమచ్చ ఉన్నట్లు తెలిపారు. వెంట్రుకలు తెలుపు,నలుపుగ ఉన్నట్లు తెలిపారు. గదవ దగ్గర, కుడిమోచేయి దగ్గర బలమైన రక్త గాయాలు పొట్టచాతి భాగాన రాళ్ల వల్ల కలిగిన కమిలిన గాయాలు ఉన్నట్లు వివరించారు. మృతుడి నుంచి ముక్కు,నోటి నుంచి రక్తం కారుతున్నట్లుగ ఉందన్నారు. పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తు బ్రతుకుతుంటారని తెలిసినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతున్ని గుర్తిస్తే వెంటనే 94906 17142, 8712663262 సెల్‌ఫోన్లకు సమాచారం ఇవ్వాలని శామీర్‌పేట పోలీసులు కోరారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేత సుక్యా నాయక్**

**నందిగామ మే13,ప్రభాతవార్త :**
గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విధుల నుండి తొలగిస్తామనడం సరికాదని ,వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత సుక్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాలలో ఆయా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శులు సమ్మె బాట పట్టడంతో సామాన్యులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పదవతరగతి,ఇంటర్ పరీక్షలు ఫలితాలు వచ్చాయని విద్యార్థులపై చదువులకు వెళ్లాలంటే కులం,ఆధాయం,స్థానిక ధృవ పత్రాలు తదితర వంటివి ప్రధానమని అన్నారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ కాలయాపన చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు.

## పండుగ సాయన్న సేవలు ఆజరామరం

**-వీరుని విగ్రహప్రతిష్ట ఓ చారిత్రాత్మకం**

**-జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్ వెల్లడి**



నందిగామలో మాట్లాడుతున్న జెడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

**నందిగామ మే13,ప్రభాతవార్త :**
భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ పాలకుల గుండేలో ఫిరంగులు మ్రోగించిన సింహ స్వప్నం ,పాలమూరు విప్లవయోధులు పండుగ సాయన్న విగ్రహప్రతిష్ట చేయడం ఓ చారిత్రత్మకమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో జరిగే వీరుని విగ్రహప్రతిష్టాపన సందర్భంగా ఆయన శనివారం నందిగామలో మండల ముదిరాజ్ మహాసబ నాయకులతో కలిసి మాట్లాడారు...అవినీతి ,దోపిడి, అత్యాచారాలు చేసిన నిజాం నిరంకుశ పాలనపై కొదమసింహంల్లా విరుచుక పడి సమరశంఖం పూరించి స్వేచ్చ,సమానత్వాన్ని అందించిన జనచైతన్య మూర్తి సేవలు ఆజామరం అన్నారు.షాద్‌నగర్ పట్టణంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ చేయడం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదన్నారు.ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ అర్గనైజింగ్ కమిటీ,అద్వయిజరి కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు జరిగే వీరుని విగ్రహ ప్రతిష్ట వేడుకలకు షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుండి ముదిరాజ్‌లు,సబండ వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ,మహాసభ మండల నాయకులు చెగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎం.విఠల్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు మేకం రాజు ముదిరాజ్,బుగ్గ నర్సింలు ముదిరాజ్, పిట్టెల రాములు ముదిరాజులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మేడ్చల్ మే13,ప్రభాతవార్త :**
వార్డుల అభివృద్ధి తమ లక్ష్యమని కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ పేర్కొన్నారు.శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో అంచనా వ్యయం 18లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణపు పనులకు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు,వర్క్ ఇన్స్‌పెక్టర్ తరుణ్,సురేష్ యాదవ్,లక్ష్మణ్, కృష్ణ,నవీన్,రంజీత్,తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్త్ మేళా ప్రారంభం

**మేడ్చల్ మే13,ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్త్ మేళా కార్యక్రమాన్ని 3వ వార్డు కౌన్సిలర్ జూకట దేవరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...ఈ యొక్క సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై వేలగని లైట్లు

**- కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్**

**మేడ్చల్ మే13,ప్రభాతవార్త :**
మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్ల కోయ్య పోల్కమ్మ చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సింగిల్ అర్మ్ లైట్లు నాలుగు నెలలు గడుస్తున్న వాటిని స్విచ్ ఆన్ చేయడం లేదని వాటిని పూర్తిగా సిద్ధం చేసిన తర్వాత కూడా ప్రజలు వాటిని ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.అదే కట్టపైన ప్రతి శుక్రవారం కూరగాయల మార్కెట్ నిర్వహించబడుతుంది.గ్రామంలోని ప్రజలందరూ అక్కడికి కూరగాయలు తీసుకోవడానికి అనేక మంది ప్రజలు వస్తుంటారు. స్విచ్ వేస్తే వెలిగే లైట్లను నెలలు గడుస్తున్న ఎందుకు వాటిని ఆపుతున్నారని అక్కడ కూరగాయలకు వచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మార్కెట్లలో సెల్ ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయని లైట్లు వెలిగిస్తే తప్పేముందని ప్రజలు తెలియజేస్తున్నారు.మున్సిపాలిటీకి సంబంధించిన కమిషనర్ ,చైర్మన్ వాటిని వెంటనే స్విచ్ ఆన్ చేసి వచ్చే విధంగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.ప్రజల నుండి వసూలు చేసే ఎలాంటి టాక్స్‌లు లేటుగా కడితే ఫైన్లు వేస్తున్నారని ప్రజలకు అందుబాటులోకి తెచ్చే లైట్ల విషయంలో ఎందుకు లేటు చేస్తున్నారని వాటిని వెంటనే స్విచ్ ఆన్ చేసి లైట్లను అందుబాటులోకి తేవాలని కౌన్సిలర్ హంస కృష్ణ గౌడ్ కోరారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**తలకొండపల్లి మే13,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం...మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తలకొండపల్లి మండలం వెల్జాల్ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక టిఎస్ 31 టిఎ 1966 నెంబర్ గల ట్రాక్టర్‌పై ఇసుకను తరలిస్తుండడంతో ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ గుల్ల శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.తలకొండపల్లి మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



సీజ్ చేసిన ట్రాక్టర్

# కాంగ్రెస్ పార్టీ సంబురాలు



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



మండల కేంద్రంలో టపాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

**శంకర్‌పల్లి మండలంలో...**

**శంకర్‌పల్లి, మే 13. ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా శంకర్‌పల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ప్రధాన చౌరస్తాలో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు సరైన తీర్పును ఇచ్చారన్నారు. బీజేపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నిన ఎన్నికల్లో గెలవలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాన నరేంద్రమోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా రోడ్డు షోలు ఎన్ని చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేకపోయారన్నారు.ఇకనైన బీజేపీ నాయకులు ప్రజల నాడిని తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్ మోహన్‌రెడ్డి, మండల, మున్సిపాలిటీ కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, వై.ప్రకాష్ గుప్తా, నాయకులు ఎండి ఎజాస్, రాములు, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, శివ, మహేష్‌రెడ్డి, శశి, ఎజాస్, సుధాకర్, హుస్సేన్, శమీ, సంజయ్ తదితరులు ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, మే 13,(ప్రభాతవార్త):** కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో టపాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, నాయకులు వెంకటయ్య, అంజనేయులు, నర్సింహులు, సలీమ్, వెంకట నర్సింహారెడ్డి, శివకుమార్, భాస్కర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. మండల పార్టీ అధ్యక్షుడు మండ్లి రాములు నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. కర్ణాటక ఫలితాలలో స్పష్టమైన మెజార్టీ లభించిన తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్యాహ్నం రాజీవ్ చౌరస్తాకు చేరుకుని పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టి ఆనందం వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బీజేపీ పార్టీకి చెంపపెట్టులాంటివని, దేశంలో మార్పుకు ఈఫలితాలు నాంది కానున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు మండ్లి రాములు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఖలీల్, వస్పుల మానయ్య, కృష్ణానాయక్, కొప్పు రాఘవేందర్, అలీమ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్, వస్పుల శ్రీకాంత్, ఖాదర్, బాబా, శ్రీధర్, గోపాల్, మహేశ్, ఫరీద్, తోట శ్రీను, మైసయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**కడ్తాల్ మండలంలో...**

**కడ్తాల్,మే 13 ప్రభాతవార్త :** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా కడ్తాల్ మండల అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ అద్భుతమైన విజయంలో రాహుల్‌గాంధి భారత్ జోడో యాత్ర, ఖర్గే చరిష్మా, కెపిసిసి డికె శివకుమార్, మాజీ సీఎం సిద్దరామయ్య ముఖ్య పాత్ర పోషించారని ఇదే స్ఫూర్తితో అన్ని రాష్ట్రాలలో అటు దేశంలో రాహుల్‌గాంధి సారథ్యంలో ఇటు తెలంగాణలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ, కో ఆప్షన్ సభ్యులు జంగీర్ బాబా, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రాంచందర్‌నాయక్, సర్పంచ్‌లు శంకర్, పాండునాయక్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు శబ్బుద్దిన్, కడ్తాల్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు లక్ష్మయ్య, సత్యం యాదవ్, యాదయ్య, బాలరాజు, కృష్ణ, శ్రీను, బాలరాజు, అజ్గార్ అలీ, క్యామ రాజేష్, ప్రవీణ్‌గౌడ్, ఇమ్రాన్ బాబా, బోసు రవి, తులసి రామ్, ఎర్రోళ్ల శ్రీకాం త్, రాజేందర్, వంశి, విజయ్‌నాయక్, సత్యం, రామ క్రిష్ణ, భారత్ యాదవ్, బాలకృష్ణ, మహేష్, లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రజలకు అనుకూలంగానే పోలీసు స్టేషన్ : మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, మే 13, ప్రభాతవార్త:**
ఔషదనగరి పరిదిలోకి వచ్చే గ్రామాలను ప్రజలకు అనుకూలంగా ఉండే పోలీస్‌స్టేషన్‌ల పరిదిలోనే ఉంచాలని మీర్ఖాన్‌పేట, అకులమైలారం, బేగరికంచ, శాయిరెడ్డిగూడ, ముచ్చర్ల గ్రామాల ప్రజా ప్రతినిదులు మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి విన్నవించారు. శనివారం మహేశ్వరం మార్కెట్‌కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, కందుకూరు పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్‌ల ఆధ్వరంలో అయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మంత్రి సబితాఇంద్రారెడ్డి ని కలిశారు హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి పరిదిలోకి వచ్చే గ్రామాలను కలిపి కొత్త పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందులో బాగంగా యాచారం మండల పరిదిలోని మేడిపల్లి గ్రామంలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారిక వర్గాల నుండి అందుతున్న సమాచారంపైన వారు తమ సాదకబాదకాలను మంత్రికి వివరించారు. మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే పోలీస్‌స్టేషన్ పరిదిలోకి వచ్చే కందుకూరు మండల గ్రామాలు ముచ్చర్ల, శాయిరెడ్డిగూడ, గ్రామాలనుండి ప్రజలు మేడిపల్లి గ్రామానికి వెల్లాలంటే 45 కిలోమీటర్లదూరం ప్రయానించాలని దానికి 4 బస్సులు మారాలని మూడు పోలీస్‌స్టేషన్‌లు దాటాలని అదేవిదంగా బేగరికంచ, అకులమైలారం, మీర్ఖాన్‌పేట, సార్లరావులపల్లి గ్రామాల వారు మూడు బస్సులు మారాలని 25 కిలోమీటర్లు ప్రయానించాలని తెలిపారు. ఈ మార్గంలో రవానా సౌకర్యాలు లేవని సామాన్యుడు వెలాలంటే ఒకరోజు మొత్తం ప్రయానంతోనే సరిపెట్టుకోవలసి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఒకవైపు ప్రజలవద్దకు పాలన అంటుందని ఈ పోలీసు స్టేషన్ ఏర్పాటు వలన ప్రజలకు పాలన దూరం అవుతుందని వాపోయారు. హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా పోలీస్టేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటే ఔషదనగరి కి కేంద్రంగా ఉండే మీర్ఖాన్‌పేట గ్రామంలో ఏర్పాటు చేయాలని లేదంటే కందుకూరు మండల పరిదిలోనికి వచ్చే ఔషదనగరి గ్రామాలను కందుకూరు పోలీసు స్టేషన్ లోనే యదావిదిగా కొనసాగించాలని అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు నాయకులు మంత్రి సబితారెడ్డికి విన్నవించారు. ప్రజల సమస్యలను గుర్తించిన మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ విషయమై మహేశ్వరం డిసిపి తో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మేడిపల్లిలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసినా కందుకూరు మండల పరిదిలోని గ్రామాలను యదావిదిగా కందుకూరు పోలీస్టేషన్ పరిదిలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు నాయకులు తెలిపారు. ఈ విషయంలో ప్రజలు అందోళన చెందాల్సిన పనిలేదని అపోహలను నమ్మవద్దని వారు సూచించా రు. ఈ కార్యక్రమంలో మీర్ఖాన్‌పేట ఎంపిటిసి కాకి రాములు, దాసర్లపల్లి ఎంపిటిసి ఇందిరాదేవేందర్, సర్పంచ్ మహేష్, నాయకులు రాజు, శేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక కాంగ్రెస్ విజయానికి కీసరలో విజయోత్సవ సంబురాలు



కీసరలో కాంగ్రెస్ విజయోత్స వాలు జరుపుకుంటున్న నాయకులు

**కీసర,మే13,ప్రభాతవార్తః**
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ ఆధ్వర్యంలో కీసర ప్రధాన చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొరుగు ముత్యాలు,సుంకరి జైహింద్‌రెడ్డి,మంచాల ప్రవీణ్‌కుమార్,సత్యనారాయణ,రామిడి విజయ్‌రెడ్డి,హరిబాబు, మధుయాదవ్,నర్సింహ్మా యాదవ్, చిక్కుడు రమేష్,సురేష్‌గౌడ్, రాజుయాదవ్, శివయ్య, మల్లేష్, ఉపేందర్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

### వేసవికాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి



రాంపల్లిదాయరలో చిన్న పిల్లలకు ఉచిత వైద్యం చేయిస్తున్న సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్

**కీసర,మే13,ప్రభాతవార్తః**
వేసవికాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్ అన్నారు.శనివారం రాంపల్లిదాయర గ్రామంలో అనన్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో చిన్న పిల్లల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.జిరో నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగిన 60 మంది పిల్లలకు పూర్తిగా బాడీ చెకప్,వైద్య పరీక్షలు చేసి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడి రాము,కో ఆప్షన్ సభ్యులు హనుమంత్‌రెడ్డి,డాక్టర్లు రిషి వర్దన్‌రెడ్డి,సాహితిరెడ్డి, ఫణిందర్‌రెడ్డి,అక్కపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కేంద్రంగా మన సాహిత్యం, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం

**-ప్రముఖ కవి దోరవేటి చెన్నయ్య అనంత**

**వికారాబాద్, మే 13, ప్రభాతవార్త;**
వికారాబాద్ కేంద్రంగా మన సాహిత్యం, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం, ప్రముఖ కవి దోరవేటి చెన్నయ్య అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఏర్పాటు.16 మంది జిల్లా ప్రసిద్ధ కవులతో నూతన కమిటి. ఏర్పాటు చేయడం జరిగిందని మన సాహిత్య, సంస్కృతులను కలాలతో కూడగట్టి విశ్వవ్యాప్తంగా చాటి చెబుతామని ప్రముఖ కవి అనంత వేదిక రూపకర్త దోరవేటి చెన్నయ్య అన్నారు. శనివారం నాడు వికారాబాద్ సమీపంలోని బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద శ్రీకృష్ణా రాధన పుస్తకావిష్కరణ జిల్లా కవుల నూతన కమిటీ సమావేశం కమిటి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కవులకు, రచయి తలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, చరిత్రకెక్కిన మహాకవులు కూడ ఉన్నారని అన్నారు. అలాంటి తెలంగాణ ప్రాంతములోని వికారాబాద్ జిల్లాకు సాహిత్య చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. జిల్లా సంస్కృతి సాంప్రదాయాల చరిత్రను జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు వెలికితీసి ముందు తరాలకు అందివ్వాలని పిలుపు నిచ్చారు. అందుకు అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వెన్నుదన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు డా.తూర్పు మల్లారెడ్డి మాట్లాడుతూ... తమ రచనలతో నూతన ఒరవడిని సృష్టించి ప్రజా శ్రేయస్సుకై కవులు శ్రమించాలని కోరారు. అధ్యాత్మికంతో పాటు సామాజిక అంశాలు,అభివృద్ధి ఇలా అన్ని అంశాల పట్ల సమన్వయ దృష్టితో ముందుకు సాగాలని సూచించారు.కవిత్వం, కళలు స్వేచ్చగా వికసించాలని అన్నారు. అవి లోకహితం కోసం పురోగమించాలనే అనంత సంస్థ నినాదం అని పేర్కొన్నారు. కవుల, మహనీయుల జయంతులు నిర్వహించడం, కవిత్వ రచనలో శిక్షణ నివ్వడం, యువ కవులను వెలికి తీయడం, రచనలను ప్రోత్సహించడం తమ ప్రస్తుత యోజనగా తెలియజేశారు. అనంతరం నుతనకమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం మల్కానెల్లి లాల్‌రెడ్డి వ్రాసిన ఘనంగా శ్రీ కృష్ణారా ధన పుస్తక ఆవిష్కరణ చేశారు. నూతన కమిటీ ఏర్పాటు చేశారు.వ్యవస్థాపక అధ్యక్షుడు తూర్పు మల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు నర్సిహులు గుప్తా,అధ్యక్షుడిగా వడిచర్ల సత్యం,ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం, కోశాధికారిగా మున్నూరు రాజు, సహాయ కార్యదర్శిగా సుధాకర్‌గౌడ్,సాంస్కృతిక కార్యదర్శిగా మల్కానెల్లి లాల్‌రెడ్డి,ప్రచార కార్యదర్శిగా రేగడి మైల్వార్ అంజిలప్ప,మహిళ కార్యదర్శిగా అనురాధ సురేష్ కార్యాలయ నిర్వాహకులు దివాకర్ శాస్త్రీ,కార్యవర్గ సభ్యులుగా నర్సిహులు, వెంకటేష్ ముదిరాజ్,శ్రీనివాస్ ఎన్నారం,కమలేష్, రామచంద్రుడు, ప్రసాద్, రెడ్యా రాథోడ్,కరణం మనిక్ రావు, మాసాని వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన కమిటీ ఏర్పటు చేశారు.



సాహితం, సంస్కృతిని వేదికలో పాల్గొన్న ప్రముఖ కవి దోరవేటి చెన్నయ్య

## బాల్య వివాహాలను ప్రోత్సహించడం నేరం



పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,మే 13ప్రభాతవార్త**
బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరం అవుతుందని ఎస్సై రవిగౌడ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని బూర్జుఖాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలిసింగ్ కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడారు.ట్రాఫిక్ నిబంధనలు,మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే బాల్య వివాహలపై ప్రజలను చేసినా ప్రోత్సహించినా చట్టరీత్యా నేరం అవుతుందని,బాల్య వివాహలు చేయడం వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు.అలాగే పోక్స్ చట్టాలపై ప్రజలకు విపులంగా వివరించారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.అలాగే డయల్ 100,సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

### పంచాయితీ కార్యదర్శి బైరి సోని ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

**-బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్**

**ఇబ్రహీంపట్నం, మే 13, ప్రభాతవార్త:** పంచాయితీ కార్యదర్శి బైరి సోని ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ అన్నారు.శనివారం మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు సోని చిత్రపటంలో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ విదానమే ఉండదని ప్రకటించిని ముఖ్యమంత్రి కేసిఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శుల పట్ల అవలంబిస్తున్న వైకరిని తీవ్రంగా ఖండించారు.బైరి సోని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా,ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలలో రాష్ట్ర ఇసి సభ్యులు బోళ్ల గణేష్,అసెంబ్లీ కార్యదర్శి ప్రహ్లాద్,మహిళా జిల్లా కన్వీనర్ శాంత,మచ్చ మహేందర్,కళ్యాణ్ తదితరులున్నారు.

## తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



మిఠాయిలు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయాకులు

**పెద్దేముల్,మే 13,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడంతో పెద్దేముల్ మండల కేంద్రంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సెల్ కన్వీనర్ రియాజ్,వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి,మాజీ ఎంపిటిసి పర్యాద రమేష్ కుమార్, బుద్దారం మాజీ సర్పంచ్ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డివై.నర్సిములు కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ శుభ సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పథకాలే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందని కొనియాడారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు షబ్బీర్,అనంత్ రావు,మల్లప్ప,ఫయాజ్,వెంకట్ రెడ్డి,కోళ్ల గోపాల్, చెట్టు మీద రాజు,సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.గజీపూర్ లో శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు నాసిరోద్దిన్,రేవంత్ అన్న సైన్యం అధ్యక్షులు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

**షాద్‌నగర్, మే 13, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు.పల్లకిలో భక్తులు ఆంజనేయ స్వావమి విగ్రహాన్ని మోస్తు శ్రీరామ జయరామ అంటూ,భజనలతో ఉరేగింపు నిర్వహించారు.అర్చకులు రఘుపతిరావు,ప్రమోద్,సునీల్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో శ్రీశైలం, వసంతరావు,ప్రభాకర్,సతీష్,రమేష్,రఘునందన్ రెడ్డి,లక్ష్మన్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆటవస్తువుల వితరణ



పాపిశెట్టి రాము చేత సన్మానం పొందుతున్న విశ్రాంతి ఉపాధ్యాయుడు జంగయ్య పుష్పమాల దంపతులు

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:**
సంస్కృతి, క్రమశిక్షణ, నైతిక విలువలు, సంప్రదాయాలకు సరస్వతి శిశుమందిర్ పాఠశాలలు నిలయాలని ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయుడు నల్లబోలు జంగయ్య పుషమాల దంపతులు అన్నారు. విలువలతో కూడిన విద్యతోపాటు దేశభక్తిని పెంపొందించుకునేందుకు ఈపాఠశాలలు వేదికలు కావాలని వారు ఉద్ఘాటించారు. జంగయ్యపుషమాల దంపతుల ప్రథమ కుమారుడు నల్లబోలు రాము ఆమనగల్లు పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు ఇండోర్, అవుట్‌డోర్‌కు సంబంధించిన పలు రకాల ఆట వస్తువులను వితరణ చేయగా, పాఠశాల అధ్యక్షుడు పాపిశెట్టి రాము అధ్యక్షతన దాతలు జంగయ్యపుషమాలతో కలిసి రాము ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో పాపిశెట్టి రాము దాతలు రాము, జంగయ్య పుషమాల దంపతులను శాలువాతో సత్కరించి అబినందించారు. ఈసంధర్భంగా పలువురులు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. శిశుమందిర్ పాఠశాలకు ఆటవస్తువులను అందించడం గర్వంగా ఉందని రాము అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు దొంతు సత్యం, సుక్క ఆనంద్, బావండ్ల అంజయ్య, వల్లభదాసు నారాయణ, కవిత, స్వాతి, నిరంజన్, మురారి, నరసింహ్మ, శ్రీను, రాఘవేందర్, కుమార్, ప్రభాకర్, రవీంద్రుడు, చంద్రమౌళి, భాస్కరాచారి ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**కీసర,మే13,ప్రభాతవార్తః**
ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. వివారాల్లోకి వెళితే మండలంలోని చీర్యాల గ్రామంలోని సాయినగర్ కాలనీలో నివాసం ఉండే కోటేశ్వరరావు వృత్తిరిత్యా మేస్త్రీ పనులు చేసేవాడు.మృతునిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా గోగినేనిపాలేం నుండి ఇక్కడికి బ్రతుకుదెరువు కోసం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కీసరగుట్ట అభివృద్ధికి కృషి చేయాలి



కీసరగుట్ట నూతన ట్రస్టుబోర్డు సభ్యులు మంత్రి మల్లారెడ్డిని కలిసిన దృశ్యం

**కీసర,మే13,ప్రభాతవార్త:**

తెలంగాణాలోనే కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శనివారం కీసరగుట్ట ఆలయ నూతన ట్రస్టుబోర్డు సభ్యులను 13 మంది ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన ట్రస్టుబోర్డు సభ్యులను మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ట్రస్టుబోర్డు సభ్యులు వంగేటి బుచ్చిరెడ్డి,కందాడి వెంకట్‌రాంరెడ్డి,మచ్చాని జంగయ్య యాదవ్,రాగుల రమేష్,గుర్రం లక్ష్మారెడ్డి,కందాడి ముత్యంరెడ్డి,శీలం శ్రీనివాస్,రాగి రాఘవేందర్‌రెడ్డి,మామిండ్ల వెంకటేష్, ఎంపాల సుధాకర్‌రెడ్డి,జావాలి మణికంఠ,మామిండ్ల నాగరాజు, వర్షతలు ఎక్స్ ఆఫీసన బోర్డు మెంబర్‌గా బలరాంశర్మలు ఎన్నికయ్యారు.

## తుర్క ఎన్కెపల్లిలో వైభవంగా సామూహిక యజ్ఞాలు



పూడూరు మండలం తుర్క ఎన్కెపల్లి హనుమాన్ మందిరం ఆవరణలో జరిగిన సామూహిక యజ్ఞంలో పాల్గొన్న సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి దంపతులు,తదితరులు

**పూడూరు, మే 13, ప్రభాతవార్త :**

పూడూరు మండల పరిధిలోని తుర్క ఎన్కెపల్లి గ్రామ హనుమాన్ మందిరం ఆవరణలో శనివారం సామూహిక యజ్ఞ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.గ్రామంలో బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు యజ్ఞాలు వేద పండితుల మంత్రోత్స రణల మధ్య ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు భారీ ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులువారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, నాయకులు, రమేష్,శివ,మల్లేషం,ప్రవీణ్,రాములు,నర్సిం లు,హన్మయ్య,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో రెండవరోజు సామూహిక యజ్ఞాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనజా వేణుగోపాల్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు,ఎంపిటిసి సురేందర్ ముదిరాజ్,వివిధ పార్టీల నాయకులు వేణుగోపాల్, నరేం దర్,గంగాధర్‌గౌడ్,సీతారాములు,చిన్న భీమయ్య, నర్సింలు,సుభాని,పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో ధాన్యం కొనుగోలు షురూ

-సందర్శించిన సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్



అలియాబాద్ వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ఆ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌తో పాటు ఉపసర్పంచు, సొసైటీ డైరక్టర్లు పాల్గొని సందర్శించి పరిశీలించిన దృశ్యం

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని హాస్టల్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న వరి ధాన్యంను ఆయనతో పాటు ఉపసర్పంచు, సొసైటీ డైరక్టర్లు సందర్శించి పరిశీలించటం జరిగింది. రైతులు వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ సూచించారు. రైతులకు అందుబాటులో శామీర్‌పేట సొసైటీ వారు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సంఘం డైరక్టర్లు నరేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సంబురాలు

**కొడంగల్,మే 13ప్రభాతవార్త :**

కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు కొడంగల్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.శనివారం కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రేస్ పార్టీ నాయకులు బాణసంచా కాలుస్తు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,కొడంగల్ నయ్యూం,అనంద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి,బాల్‌రెడ్డి,సోమశేఖర్,ఆసీఫ్‌ఖాన్,మున్సి పల్ కౌన్సి లర్ శంకర్‌నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు తార్యానాయక్, దాము, రాము తదితరులు మాట్లాడుతు కర్నాటక ప్రజలు కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టడం హర్షణీయమన్నారు.అధికార బీజేపీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఆ పార్టీని అక్కడి ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు.తెలంగాణాలో కొనసాగుతున్న నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.కర్నాటక ఎన్నికల ఫలితాల్లో రానున్న రోజుల్లో తెలంగాణాలోను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు బ్యాండు మేళాలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# తగ్గిన వర్షం...ముమ్మరంగా వరి కోతలు

**ధారుర్ మే13,ప్రభాతవార్త :**

వర్షాలు తగ్గడంతో మండలంలోని పలు గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.కొన్ని రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.వర్షం రాకముందే రైతులు వరికోత యంత్రాల వెంట పరుగులు తీస్తున్నారు.ధారుర్ మండల వ్యాప్తంగా ఈ ఏడాది యాసంగి సీజన్‌లో 4646 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు.దీంతో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది.వరికోత యంత్రానికి గంటకు రూ.2వేల ఉండగా,ప్రస్తుతం గంటకు రూ.2300 పైగా పెంచడం జరిగింది.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పెరిగిన ధరలతో తమకు ఏమి మిగిలే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.అయితే ఈ యాసంగిలోను ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదని రైతులు భాదపడుతున్నారు.దిగుబడి వస్తే యాసంగిలో చేసిన అప్పులు తీరుతాయని అనుకున్న రైతన్న కలలు కలగానే మిగిలిపోయాయి.ఇప్పటికైనా వర్షాలు తగ్గితే ఈ పంట అయిన చేతి కొచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.ప్రకృతి వైపరీత్యాల మధ్య కౌలు రైతుల పరిస్థితి రోజురోజుకు ప్రశ్నార్థకంగా మారుతుంది అంటున్నారు.వ్యవసాయం చేసేందుకు రానున్న రోజుల్లో రైతులు ముందుకు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

### వాతావరణంలో మార్పులు నిజమే

గడిచిన వారం రోజులుగా ఉదయం పూట ఎండ.మధ్యాహ్నం నుంచి మబ్బులు పట్టడంతో చేతికోచ్చిన వరిపంట నేలపాలయ్యే ప్రమాదం ఉందని రైతుల్లో ఆందోళన



నాగారంలో వరి పంటను కోస్తున్న మిషన్

నెలకొన్న మాట వాస్తవమే వాతావరణంలో మార్పుల కారణంగా ఎప్పుడు వర్షం వస్తుందోననే భయంతో రైతుల్లో ఆందోళన ఉంది.ఇప్పటికే మండలంలో ముందస్తుగా నాట్లు వేసిన వరి పొలాల్లో కోతలు ప్రారంభం అయ్యాయని వ్యవసాయ అధికారి ఏవో జ్యోతి తెలిపారు.వరి పంట కోతకు వచ్చాకే యంత్రాలతో కోయాలని వారు సూచించారు.

# కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

-తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

-శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకుల ధీమా



.మూడుచింతలపల్లి మండల కేంద్రంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధించటం పట్ల టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు దక్కించుకోవటం పట్ల మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్స్ తిని సంబరాలు జరుపుకున్నారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్స వ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగ ఎంసిపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌లు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ఇక రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం ఇవ్వనున్నారని, ప్రజలు కాంగ్రెస్ వైపున చూస్తున్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయమని వారు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని వారు అన్నారు.



శామీర్‌పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేసిన దృశ్యం

ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, బి.జగన్నాదం, పి.బాల్‌నర్సింహ్మ, బి.వెంకటేశ, వీరేశంగుప్త, రాజేంద్ర, నర్సింలు, భస్వారెడ్డి, యాదగిరి, జె.నర్సింలు, వేణుగోపాల్, భూపాల్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేట మండల కేంద్రంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందటం పట్ల హర్షం వ్యక్తం చేసి టపాసులు కాల్చి, స్వీట్స్ తిని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు,తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి, ఊరడి వెంకటేశ, వై.నాగేశ్వర్‌గౌడ్, ఎ.భాస్కర్‌గౌడ్, వై.బిక్షపతి, అంజనేయులు, యాదగిరిగౌడ్,శ్రీనివాస్‌యాదవ్, భరత్, రమేశ్, రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికో హఠావో..దేశకి బచావో

-సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి పోరుయాత్ర

**కొడంగల్,మే 13ప్రభాతవార్త**

బిజేపీకో హటావో..దేశకి బచావో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ విధానాలపై సీపీఐ పార్టీ కేంద్ర కమిటి పిలుపులో భాగంగా సీపీఐ ఇంటింటికి అను ప్రజా పోరుయాత్రను చేపట్టినట్లు సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్ అన్నారు.శనివారం స్దానిక లాల్‌దర్బార్‌లో పార్టీ జెంఢాను అవిష్కరించిన అనంతరం అక్కడినుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సీపీఐ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కొడంగల్,బొంరాస్‌పేట్ మండలాల్లో పోరుయాత్ర కొనసాగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బిజేపీ ప్రభుత్వం విధానాల వల్ల దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను దేశ సమైక్యత సమగ్రతకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని పేర్కొన్నారు.మతాలు,కులాలు భాష పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టిలా కుట్రలకు తెరలేపిందని విమర్శించారు.రాజ్యాంగం పొందుపరిచిన సోషలిజం పదానికి తూట్లు పొడిచి అసమానతలకు బీజం వేస్తున్నారని మండిపడ్డారు.అదాని లాంటి అవినీతి కార్పోరేట్ సంస్దలకు అండగా ఉంటూ సంవత్సరానికి 2లక్షల కోట్లు పన్ను తగ్గించారని ఆరోపించారు. రూ.10లక్షల కోట రుణాన్ని మాఫీ చేసి పేద రైతులకు ఇచ్చే సబ్సీడిలను ఎత్తివేయా లని బిజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకులు ఇందనూర్ బషీర్

కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ తరహా పాలన చేస్తున్న బీజేపీని మోడీ పాలనకు 2024 ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.అందుల భాగంగానే బీజేపీకో హటా వో..దేశకి బచావో నినాదంతో ఇంటంటికి సీపిఐ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహమ్మద్, కొడంగల్,దౌల్తాబాద్ మండలాల కార్యదర్శులు సిరుసన్ శ్యాంసుందర్,మూతుల రాజు,నీటూర్ సర్పంచ్ సున్నపు వెంకటప్ప,ఎండీ.ముస్తఫా,గౌరారం లక్ష్మణ్, చౌడా పూర్ శ్రీనివాసులు,మల్లప్ప,రఫీ

## చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుందాం

-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

-15న ఫాక్స్‌కాన్ భూమి పూజకు భారీగా తరలిరావాలి

**ఇబ్రహీంపట్నం, మే 13, ప్రభాతవార్త:** గత ప్రభుత్వాల కంటే మేరుగ్గ పల్లెలు,పట్టణాల్లో చేసిన అభివృద్ధిని నేరుగా ప్రజలకు వివరించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం మండలం పరిధిలోని శేరిగూడలో సికె కాన్వెన్షన్‌లో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారూ...కొంగరకాలాన్‌లో రూ.3600కోట్ల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాత ఫాక్స్‌కాన్ కంపనీ ఏర్పాటవుతండటం,నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు.ఏడాదిలో ఉత్పత్తి ప్రారంభించనున్న ఈ సంస్థలో సుమారు 20వేల మంది స్థానిక యువతకు ఉపాది అవకాశాలు దక్కుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్మించడతో ఇప్పటికే ఈ ప్రాంతం బంగారు కొండలా మారిందని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన మాటమేరకు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం బంగారు తునకగా దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ నెల 15న ఉదయం 10:00గంటలకు ఫాక్స్‌కాన్ కంపనీకి మంత్రి కెటిఆర్,సబితారెడ్డిలు భూమి పూజ నిర్వాహించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,అభిమానులు,నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను పట్టించుకోవాల్సిన అవసరంలేదని,నిజాయితీగా పని చేసేవారికి ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,రైతు బంధు జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,మూర్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,ఎంపిపి కృపేష్,జెడ్పిటిసి జంగమ్మ,మున్సిపల్ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి,పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్,కొత్త కిషన్ గౌడ్,రమేష్ గౌడ్,అల్వాల వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



సమన్వయ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## కర్ణాటకలో ప్రజాస్వామ్యానిదే విజయం

-టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



ఆమనగల్లులో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:**

మతతత్వ, విద్వేషపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీకి కర్ణాటక ఓటర్లు చెంపపెట్టులాంటి ఫలితాన్ని ఇచ్చి తగిన బుద్ది చెప్పారని టీపీసీసీ సభ్యుడు, ఆమనగల్లు ఉమ్మడి మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ గెలుపు రానున్న దేశ రాజకీయాలలో పెను మార్పుకు శ్రీకారం చుట్టబోతుందని ఆయన జోస్యం చెప్పారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఆయిళ్ళ సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వాలు అవలంభిస్తున్న మతతత్వ రాజకీయాలను కర్ణాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. కర్ణాటకలో మొదలైన కాంగ్రెస్ విజయయాత్ర రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలకు చేరుతుందన్నారు. ప్రజాసమస్యలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయిళ్ళ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు దోహదపడిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కర్ణాటక విజయ స్ఫూర్తితో తెలంగాణలో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇష్టంతో చదువితే మంచి ఫలితాలు

-మంత్రి సబితారెడ్డి



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, మే 13, ప్రభాతవార్త:**

ఇష్టంతో చదివితే మంచి పలితాలు సాధించవచ్చని మద్ది సతీష్ నిరూపించాడని ఇది సాటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండలం అకులమైలారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మద్ది సత్యనారాయణ కుమారుడు అకులమైలారం గ్రామంలో 10 వ తరగతి వరకు చదివి ఇంటర్ ఇబ్రాహింపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి చదివారు. ఇటీవలర ప్రకటించిన పలితాలలో సిఇసిలో 923 సాదించి కళాశాలలో ప్రథమస్తానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్బంగా స్తానిక సర్పంచ్ గొరిగె కళమ్మరాజు అ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. శనివారం స్తానిక నాయకులతో కలిసి మంత్రి సబితారెడ్డిని కలిశారు. ఈ సందర్బంగా మంత్రి సబిరెడ్డి సతీష్‌ను అభినందించి ఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివి మంచి సానంలో ఉండాలని కన్నవారి కళలను నెరవేర్చాలని అశీర్వదించారు. ఈ సందర్బంగా మద్ది సతీష్ చంద్ర మాట్లాడుతు ప్రతి విద్యార్థి చదువుకోవడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని దానికి అనుగునంగా చదవాలన్నారు. న్యాయశాస్త్రం చదవాలని అలోచన ఉన్నట్లు దానికి అనుగునంగా లాచదువుతానని తెలిపారు. ఈ సందర్బంగా తనకు మద్దతుగా నిలిచి అశీర్వదించిన వారినమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, గొరిగె రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం, మే 13 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతలా సీఎం కెసిఆర్ వ్యవహరిస్తున్నారని ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర వ్యతిరేకతలో ఉన్నారని ఆరోపించారు. అధికార పార్టీ సర్పంచ్‌లు కూడా నిధులు లేక బిల్లులు అందక తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కెసిఆర్ రోజులు దగ్గర పడ్డాయని, కర్ణాటకలో వచ్చిన ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని జోస్యం చెప్పారు. సంక్షేమ పథకాలలో అత్యధికంగా ప్రజలను మోసం చేసేటివి, అందులోనూ ముఖ్యంగా సంపన్నులకు కొమ్ము కాసేవిగా ఉన్నట్లు దుయ్యబట్టారు. ప్రజలు అన్ని గమనిసున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## యాదవులకు రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

-యాదవ సంఘం తాలూకా నాయకుల డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

**కొడంగల్,మే 13ప్రభాతవార్త**

యాదవులను కించపరిచేలా మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షులు వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని యాదవ సంఘం తాలూకా నాయకులు మున్సిపల్ కౌన్సి లర్ మధుసుదన్‌యాదవ్,దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ యాదవ్ తదితరులు డిమాండ్ చేశారు.శనివారం వారు స్దానిక ఐబిలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పార్టీలకతీతంగా విమర్శలు చేస్తే టీపీసీసీ అధ్యక్షులు పెండపిసికే వాళ్ళు వాళ్ల అంటూ యాదవులను కించపిచేలా వాఖ్యలు చేయడం సరికాదన్నారు.యాదవులు మాట ఇస్తే తప్పనివారని,అలాంటి యాదవుల పట్ల అనుచిత వాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి తన మాటలను వెనుక్కు తీసుకొని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో యాదవ సంఘం నాయకులు రామకృష్ణ యాదవ్, హస్నాబాద్ క్రిష్ణయాదవ్,కొండగోపాల్‌యాదవ్, బండిగోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సాయికుమార్



సింగాయిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సాయికుమార్, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సమక్షంలో సింగాయిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని సింగాయిపల్లిలో మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి నాయకులు పరుణంది సాయికుమార్ బిఆర్ఎస్‌లో చేరారు. స్థానిక కౌన్సిలర్ కె.సురేశ్, తూంకుంట మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన ఆకాష్‌కు సన్మానం

**శంకర్‌పల్లి, మే 13. ప్రభాతవార్త :**

2022-23 విద్యాసంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థి యు.ఆకాష్ మండలంలో టాప్‌లో నిలిచి 9.3 జీపీఏ సాదించారు. ఈసందర్భంగా విద్యాధికారి అక్బర్, ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మయ్య విద్యార్థి ఆకాష్‌ను అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు.మండలంలోని 11 జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు ఉండగా అందులో శంకర్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మండలంలో టాప్‌లో నిలవడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మంజులపాండును శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, కవ్వగూడెం శ్రీను, మునీర్‌పాషా, నారాయణ, సుల్తానా పాల్గొన్నారు.




విద్యార్థిని సన్మానిస్తున్న విద్యాధికారి